నిజామాబాద్ | కామారెడ్డి



వార్త

## అద్వానీ జన్మదిన వేడుకలు

**ఎల్లారెడ్డి, ప్రభాతవార్త**



భారతదేశ మాజీ ఉపప్రధాని భారతీయ జనతా పార్టీ అగ్రనేత మాజీ జాతీయ అధ్యక్షులు లాల్ కృష్ణఅద్వానీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఎల్లారెడ్డి మండల కేంద్రములో బీజేపి నాయకులు కార్యకర్తలు, యాల్ కే అద్వానీ జన్మదినంను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎల్లారెడ్డి, బిజెపి నాయ కులు మాట్లాడుతూ,ఆయన పార్టీ కోసం చేసిన కృషిని 2 స్థానాల నుండి దేశంలో 182 స్థానాల్లో విజయదుందుభి మోగించెల ఆయన వ్యూహరచన పార్టీ ఎదుగుదలకు ఆయన చేసిన సేవలకు స్మరించుకున్నారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం అయోధ్య రథయాత్ర దేశంలోని అనేక మంది హిందువులను చైతన్యం చేసి కరసేవకులను తయారు చేసిన మహానుభావుడు ,ఆయన మంచి ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎల్లారెడ్డి మండల ప్రధానకార్యదర్శి కురుమ సాయిబాబా ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ నాగం గోపి బిజేవైయం, మండల అధ్యక్షులు పికె నరేష్ బీజేపి నాయకులు ముఖిద్ తదితులున్నారు.

## వైద్య వృత్తిలో రాణించాలి

**ఎల్లారెడ్డి, ప్రభాతవార్త**



ఎల్లారెడ్డి, నియోజకవర్గం లోని లింగంపేట్ మండలం లోని భవనిపెట్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గర్నే రసజ్ఞ ఇటీవల వెల్లడించిన నీట్ ఫలితాల్లో ఎంబీబీస్ సాధించింది. నిట్ పలితల్లో సీటు సాధించిన విద్యార్థికి మంగళవారం యెల్లారెడ్డి శాసనసభ్యులు జాజల సురేందర్ క్యాంప్ కార్యాలయంలో 50వేల ఆర్థిక సహాయం అందించారు. ఎంబిబిఎస్ లో సీట్ సాధించిన విద్యార్థిని, తో ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదుకొని తలిదండ్రులకు మంచిపేరు తేవాలని, డాక్టర్ గా ప్రజలకు సేవ చేయాలని విద్యార్థికి సూచించారు. ఈకార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు రమేష్, తెరాస సీనియర్ నేత ఒంటరి సిద్ధిరాం రెడ్డి, సర్పంచ్ నరసమ్మ ప్రకాష్, ఎంపీటీసీ సురేందర్, ఉపసర్పంచ్ కొలిమి కుమార్, తెరాస గ్రామకమిటి అధ్యక్షుడు మదర్ పాషా,తెరాస నేతలు పుట్నాల మనోహర్, బ్యాగారి సాయిలు,మహిపాల్ రెడ్డి,విద్యార్థిని తండ్రి సంగయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**నిజాంసాగర్ ప్రభాతవార్త:**

నిజాంసాగర్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించడం జరుగు తుందని ఎంపీడీవో నాగేశ్వర్ మంగళవారం తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపిపి పట్లోల్ల జ్యోతి దుర్గారెడ్డి అధ్యక్షతన జరగనున్న సమావేశానికి కామారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దపేదర్. శోభ రాజు, జుక్కల్ ఎమ్మెల్యే అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హన్మంత్ షిండే ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. మండలంలోని గౌరవ ఎంపిటిసిలు, సర్పంచ్ లు అన్ని శాఖల అధికారులు విధి .గా హాజరు కావాల్సిందిగా కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**మాక్లూర్,ప్రభాతవార్త, నవంబర్ 08**

మాక్లూర్ మండలంలోని గంగారమంద గ్రామానికి చెందిన కాలేవర్ లక్ష్మి ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు అప్లై చేయగా సీఎం రిలీఫ్ ఫండ్ సంక్షన్ అవ్వడం జరిగింది.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక సర్పంచ్ అనుగు గంగాధర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డీ కి లబ్ధిదారురాలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు కరిపే రాజు,తెరాస నాయకులు సాయిలు,పోతన్న, చింటూ,పెద్ద గంగన్న,శ్రీను,భూమెష్,తదితరులు పాల్గొన్నారు.

## వాహన తాళం అందజేత

**నిజాంసాగర్ నవంబర్ 8, ప్రభాతవార్త:**



నిజాంసాగర్ తెల్గాపూర్ గ్రామంలోని మంగళవారం దళిత బంధు పథకం కింద మంజూరైన వాహనంను గ్రామ సర్పంచ్ పున్న నారాయణ లబ్ధిదారుడు కోరుట్ల జనార్దన్‌కు వాహన తాళమును అందజేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ దళిత బంధు పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయలు మంజూరు చేసిందన్నారు.

## బాల్యమిత్రులు భలే కలిశారు



**ఎల్లారెడ్డి, ప్రభాతవార్త**

బాల్య మిత్రులు బలేగా కలిశారు. ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల,తాండూర్,లో 1998,99, సంవత్సరం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం పూర్వ విద్యార్థులలో కొందరు,ప్రభుత్వ ఉన్నత విద్య,వైద్యం పలు ,ప్రైవేట్ శాఖలో,నాయకులు,కీలక పదవుల్లో కొందరు పనిచేస్తున్న తీరిక తీసుకొని మంగళవారం ఒక్క చోట ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఒక్క చోట కలిసిన పూర్వ విద్యార్థులు వారి హృదయాలలో మనోబావలను,తీపి కబురులు నెమరేసుకుంన్నారు.

# విలేకరులపై రైస్‌మిల్ యాజమాన్యం దాడి

## కొనసాగుతున్న అక్రమ మొరం రవాణా దందా

**కామారెడ్డి ప్రభాతవార్త ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో విలేకరులపై దాడి చేసి వారి బండిని ధ్వంసం చేసి, వారి యొక్క సెల్‌ఫోన్, నగదు వెయ్యి రూపాయలు, ఐడి కార్డు తీసుకొని వారిని ఇష్టమొచ్చినట్లు బూతులు తిడుతూ కొట్టి, చంపేస్తామని భయ భ్రాంతులకు గురి చేసిన రైస్ మిల్ యజమానులు ఎర్ర శ్రీనివాస్, ఎర్ర కాశీనాథ్. వివరాలకు వెళ్తే విలేకరులు అయినా దేవుళ్ళ రాములు, బల్ల వెంకటేష్‌లు కామారెడ్డి నుంచి దోమకొండ కు వచ్చే మార్గంలో మొరం టాక్టర్లు అడ్డు రావడంతో వారు ఆపిన ఆపకపోవడం ద్వారా, ఎమ్మార్వో కు ఫోన్ చేసి, మొరము ట్రాక్టర్లు వెళ్లే చోటుకు వెళ్లగా అక్కడలు ఎర్ర శ్రీనివాస్, ఎర్ర కాశీనాథ్, నిలది య్యేఅగ, మమ్మల్ని ఇష్టం వచ్చినట్టు కొట్టుతూ తన్నుతూ, అసభ్య పద జాలంతో, కులం పేరుతో పరదా పీటకు చెందిన మాదిగ కులం వాడివి నీవు అంటూ దూషించడంతో పాటు చంపుతామని బెదిరించడం జరి గింది. వారు భయభ్రాంతులకు గురై కొట్టడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ట్రీట్మెంట్ తీసుకొని నేరుగా పోలీసులు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. వారిపై చట్ట రిత్య చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని అ జర్నలిస్టులో దోమకొండ కోరారు. విషయాలపై జర్నలిస్ట్ మీ డియా అసోసియేషన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైకి ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని టి6 రిపోర్టర్ రాములు పోలీసులను కోరారు.

# సమస్యల వలయంగా మాక్లూర్ నర్సింగ్ కాలేజ్

**మాక్లూర్, ప్రభాతవార్త, నవంబర్ 08**



అఖిలా భారత విద్యార్థి సమాఖ్య నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్వర్యంలో మాక్లూర్ మండలం లోని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ నర్సింగ్ కళ్లాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యర్థి సమాఖ్య నర్సింగ్ కళశాలలో సర్వే నిర్వహించింది. విద్యార్థులకు కనీస వసతులు స్ట్రీట్ లైట్స్, సీసీ కెమెరాలు లేవు,వాచ్మెన్,వర్కర్స్, హాస్టల్ వార్డెన్ ,వంట వాళ్ళు, వాటర్ సమస్య ఉంది,టీచింగ్ నాన్ టీచంగ్ లేరు,వాష్ రూమ్స్ బాలేవు. క్లీనర్స్,కాంపౌండ్ వాల్ లేదు, స్టైఫండ్స్ రావట్లేదు వంటి సమస్యలతో మాక్లూన్ నర్సింగ్ కాలేజ్ సమస్యల పుట్టగా ఉందని వారన్నారు కనీసం భోజనం కూడా విద్యార్థులే వండుతునారు వారన్నారు నర్సింగ్ కాలేజ్ కి కావలసిన కనీస అవసరాలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. కనీసం కాంట్రాక్ట్ పద్ధతిలో కూడా వర్కర్స్ ని తిస్కోలేరు, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టు లను ప్రభుత్వం భర్తీ చేయాలని, హాస్టల్ పరిసరాలలో శుభ్రంగా లేనటువంటి పరిస్థితి ఉంది పాములు వస్తున్నాయి కాబట్టి విద్యార్థులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు, కాబట్టి వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలి అని అన్నారు సమస్యలు పరిష్కారం చేయకపోతే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని అమే రాష్ట్ర ప్రభుత్వనికి హెచ్చరిస్తునామూ. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ ఆర్మూర్ డివిజన్ నాయకులు సుభొద్ తదితరులు విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను పరామర్శించిన మెదక్ ఎంపీ



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాతృమూర్తి గంప రాజవ్వ గత ఆరు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని మెదక్ పార్లమెంటు సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం బస్సాపూర్ గ్రామానికి చేరుకొని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గంప రాజవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు మాతృవియోగం జరగడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ బిల్లుల పంపిణీ



**రుద్రూర్, ప్రభాతవార్త :-**

రుద్రూర్ మండల కేంద్రంలో సొంత స్థలంపై గృహ నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు సోమవారం స్థానిక మండల ప్రజాప్రతినిధులు గృహ నిర్మాణ బిల్లుల నిధులను పంపిణీ చేయడం జరిగింది. ఈ బిల్లులను మండల జడ్పిటిసి నారోజి గంగారాం, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, తెరాస పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ గ్రామ అధ్యక్షులు తోట్ల గంగారం, షేక్ సుభాని, పత్తి నవీన్, గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి

### బద్దం ఇంద్రకరణ్ రెడ్డి

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ అమలు చేయడం లేదని, రైతుల సంక్షేమం పేరుతో వారిని అన్ని విధాలా మోసం చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రుణమాఫీ చేసి రైతులను ఆదు కోవాలని, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. రాహుల్ గాంధీ ప్రకటించిన హామిలను తాము అధికారంలోకి వస్తే వెంటనే అమలు చేస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,నాయకులు సిద్ధి రాములు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలి

### డిసిసిబి డైరెక్టర్ కిష్ట గౌడ్

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ లింగాల కిష్ట గౌడ్ తెలిపారు. మంగళవారం మండలంలోని కాచాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని, సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తేమ శాతం 17 కంటే ఎక్కువ లేకుండా చూసుకోవాలని, సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి క్రమ సంఖ్య ప్రకారం వరి ధాన్యం తూకం వేయాలని తెలిపారు. కేంద్రాన్ని పరిశీలించిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ సిద్దా గౌడ్, సొసైటీ డైరెక్టర్ కిష్టారెడ్డి, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు జీవన్ రెడ్డి రైతులు ఉన్నారు.

## కన్నుల పండువగా పుష్పయాగం

**భీంగల్ ప్రభాతవార్త**

భీంగల్ మండలంలోని పుణ్య క్షేత్రం శ్రీమన్నింబాచల కొండపై శ్రీ లక్ష్మీ నరసింహుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయాత్ పూర్వము శేషహోమం నిర్వహించడం జరిగింది. చంద్రగ్రహణం ఉన్నందున శుద్ధబింబమును దర్శించిన తర్వాత గర్భాలయం లో స్వామి వారికి మహాభిషేకం జరిపారు. హోమం, బలిప్రధానం చేపట్టారు. ఉదయం 7 గంటలకు శ్రీ లక్ష్మీ నృసింహుని ఉత్సవ విగ్రహాలను పల్లకిలో మంగళ వాయిద్యాలు మొగుతుండగా పుష్కరిణి మంటపానికి తీసుకొచ్చి శాస్త్రవిధిగా పంచకళశములు ప్రతిష్టింపజేసి పంచకళశముల జలములతోని శ్రీవారికి షోడశోపచారములచే అబిషేకాది పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహునికి సమర్పించిన మంగళప్రదమైన పసుపును భక్తుల శిరస్సులపై చల్లారు. విష్ణు మూర్తి యొక్క దివ్యాయుధమైన శ్రీ చక్ర స్వామి కి కోనేరు లో స్నానమాచారింప జేశారు. చక్ర స్వామి స్నానమాచారించిన నీటిని భక్తులు తమ శిరస్సులపై ధరించారు. ఉత్సవాలలో భాగంగా రాత్రి 9 గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహులకు పుష్పయాగము నిర్వహించారు. పుష్పమండలము లో స్వామిని ఆశీనులను జేసీ పూజలు జరిపారు. ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ద్వజారోహణం మొదలు కొని ఉత్సవాల ముగింపు వరకు పూజా, హోమాదుల్లో జ్ఞానం చేత, అజ్ఞానం చేత చేసినటువంటి దోషములు తొలగించుటకు పుష్పయాగం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. పుష్పయాగము అనంతరం స్వామికి నాగవెల్లి జరిపారు. నూతన వస్త్రాలు, పూలు, పండ్లు, సుగంధ ద్రవ్యములు, బుక, గులాలు సమర్పించారు. ఈ ప్రక్రియను ఫల ప్రధానముగా వర్ణించారు. ఈ కార్యక్రమం లో సంతానం లేని స్త్రీలు హాజరై వారి పేరు మీద పోలు దారమును భగవంతునికి సమర్పించారు. అట్టి దారమును చివరి రోజు నిర్వహించే డోలోత్సవ కార్యక్రమం తర్వాత సంతానం కోరుకున్న స్త్రీ కట్టుకుంటే సంతానఫలం పొందుతారని నమ్మకం ఉంది.

## ప్రభుత్వ మద్దతు ధరతో రైతులు లబ్ధి పొందాలి

**కామారెడ్డి ప్రభాతవార్త ప్రతినిధి**

మండలంలో మోషన్ పూర్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి, ఎంపీపీ దశరథ్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో, ప్రభుత్వ మద్దతు ధరతో విక్రయించి లబ్ధి పొందాలని, దళారుల వద్దకు వెళ్లి మోసపోవద్దని సందర్భంగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామా గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షులు నారాయణరెడ్డి, సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# భూములను ప్రజలకు పంపిణీ చేయండి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**



మల్లారం లేఆవుట్ వేలం వద్దు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయండి ,లేదంటే వేలంపాటను అడ్డుకుంటాం. నేడు %ఎజూఆ% బృందం కే. భూమయ్య, పి.సుధాకర్, వై ఓమయ్య, రంజిత్, రఘురాం, హనుమాన్లు మల్లారం దాత్రి లేఅవుట్ లో జరుగుతున్న పనులను సందర్శించడం జరిగింది. నగరంలో నివసించే పేద ప్రజలకు గుడిసె వేసుకోవడానికి ఇళ్ల స్థలాలు ,డబుల్ బెడ్రూంలు విడుదల చేయడానికి స్థలాలు లేవని చెప్తున్న ప్రభుత్వం నిజామాబాద్ మండలం మల్లారంలో ధాత్రి లే ఆవుట్ అనే పేరుతో ప్రభుత్వ స్థలాలను అమ్ముకుంటున్నది మల్లారం గ్రామ శివారులో గల భూమి 76 ఎకరాల్లో అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఇండ్ల స్థలాల కోసం చెదును చేయించి ప్రభుత్వ స్థలాన్ని వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఒక్కో ప్లాట్ 200గజాలు, 300 గజాలుగా తయారుచేసి గజానికి 8వేల రూపాయలు ప్రభుత్వం ధర నిర్ణయించడం జరిగిందని అన్నారు. మల్లారం లే ఆవుట్ స్థలాలకు ప్రభుత్వమే 8000 రూపాయలకు గజం నిర్ణయిస్తే మల్లారం చుట్టుపక్కల భూములకు, నగరంలో ఉన్న ప్రైవేటు భూములకు రెక్కలు వస్తాయని, మధ్య తరగతి మరియు సామాన్యులు ఇండ్ల స్థలాలను తన జీవితంలో ఎప్పుడు కొనకుండా పోతారనీ అన్నారు. ఇండ్ల స్థలాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్నోసార్లు సర్వే చేసి అర్హులని తెలిసిన వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం, అధికారులు కాలయాపన చేస్తున్నారని ఈ దాత్రి లేఔట్ లో ఇళ్ల స్థలాలను ఉచితంగా కేటాయించి రెండు గదుల ఇండ్లను మంజూరు చేసి పేదల సొంత ఇంటి కల నెరవేర్చాలని అన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించకుండా ప్రభుత్వం వేలంపాట వేస్తే అడ్డుకుంటామని తెలుపుతున్నాం, ధాత్రి టౌన్షిప్ వద్దకు వచ్చిన జిల్లా కలెక్టర్ గారికి టౌన్షిప్ కు వెళ్లే రహదారికి నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.

## రుద్రూర్లో సభ్యత్వ నమోదు

**బోధన్ ప్రభాతవార్త**

రుద్రూర్ మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ మందిర్ లో విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో హిత చింతక్ పంప్లేట్స్ సభ్యత్వం నమోదు పూజ జరిపించి ప్రారంభించడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ జిల్లా ధర్మాప్రసార్ ప్రముఖ్ పార్వతి మురళి,ప్రఖండ ప్రముఖ్ ప్రశాంత్,కార్యదర్శి వినోద్,గోరక్ష ప్రముఖ్ గంగా ప్రసాద్, గణేష్, కిషన్, సంజీవ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.